
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
15 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 120
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

- తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్

హైదరాబాద్,
తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు

-మిగతా 2 లో

# అన్ని విధాలుగా సహకరిస్తాం



- ఎలాంటి అనుమానాలొద్దు
- సీఎం రేవంత్ భరోసా
- మౌలిక సదుపాయాలు కలిపిస్తాం.
- పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ప్రోత్సాహం
- ఫాక్స్‌కాన్ కంపెనీ పురోగతిని పరిశీలించిన రేవంత్

హైదరాబాద్,
తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో సంస్థలకు ఎలాంటి అనుమానాలు అక్కరలేవన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ శివారు కొంగరకలాన్‌లోని ఫాక్స్ కాన్ కంపెనీని సోమవారం సాయంత్రం సందర్శించారు. తెలంగాణలో మరిన్ని విభాగాల్లో

-మిగతా 2 లో






## దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

- ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు జరిగినట్లు వెల్లడి

హైదరాబాద్,
దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం

-మిగతా 2 లో



## ఇంకా ఎన్ని కుటుంబాలు బలవ్వాలి

- గుణపాఠం నేర్వని ప్రభుత్వం
- తమిళనాడు రైలు ప్రమాదంపై రాహుల్ ఆగ్రహం

న్యూఢిల్లీ
తమిళనాడులో చోటు చేసుకున్న రైలు ప్రమాదం విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైసూరు-దర్భంగా బాగమతి ఎక్స్‌ప్రెస్ చెన్నై సమీపంలో గూడ్స్ రైలును ఢకొన్న విషయం విదితమే. దీనిపై రాహుల్ మాట్లాడుతూ మోడీ సర్కారును టార్గెట్ చేశారు. ఇది 'భయంకరమైన బాలాసోర్ సంఘ టన'కు అద్దం పడుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే ఇంకా ఎన్ని కుటుంబాలు నష్టపోవాలని ప్రశ్నించారు. పలు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ప్పటికీ.. కేంద్రం గుణపాఠాలు నేర్చుకోలేదని 'ఎక్స్' వేదికగా స్పందించారు. శుక్రవారం అర్ధరాత్రి తమిళనాడులోని కవరైపేటై వద్ద నిశ్చలంగా ఉన్న గూడ్స్ రైలును ఢకొనడంతో బాగ్మతి ఎక్స్‌ప్రెస్ కనీసం 12 కోచ్‌లు

-మిగతా 2 లో

## రాగల ఐదురోజులు వర్షాలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక



హైదరాబాద్,
తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు

-మిగతా 2 లో

# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన



- తక్కువ కాలంలోనే అప్రతిష్ట మూటకట్టుకున్న రేవంత్
- మూసీ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు
- నవంబర్ 1నుంచి బీజేపి ఉద్యమబాట పడుతుంది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

వరంగల్,
నవంబర్ 1 నుంచి బీజేపీ ఉద్యమ బాట పట్టనుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 10 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం వెనుకబడిందన్నారు.

-మిగతా 2 లో

## తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

- మూసీ ఉనికినే దెబ్బతీసేలా రాడార్ సెంటర్
- ఇక మూసీ సుందరీకరణలో అర్థం లేదు
- వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్,
వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేయడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో దీనిని రాకుండా చూశామని

-మిగతా 2 లో

# హైడ్రా ఆగితే..హైదరాబాద్ మరో వయనాడ్

- కాంగ్రెస్ ప్రభుత్వం మీద బీజేపి, బీఆర్ఎస్ దుష్ప్రచారం
- సాధ్యమైనంత తొందరగా లోకల్ బాడి ఎన్నికల నిర్వహణ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



నిజామాబాద్
ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఆగిపోతే.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మరో వయనాడ్ అవుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అంశంలో వెనక్కి తగ్గేది లేదని.. హైడ్రా, మూసీ ప్రక్షాళన నిరంతరంగా కొనసాగుతోందని తేల్చి చెప్పారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# జానీ మాస్టర్‌కు చుక్కెదురు

**--బెయిల్ పిటిషన్ కొట్టేసిన కోర్టు**



హైదరాబాద్

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టులో చుక్కెదురు అయ్యింది. బెయిల్‌పై తనను విడుదల చేయాలంటూ జానీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. బాధితురాలిని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని అభిప్రాయపడిన కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారం, బెదిరింపుల కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే తనకు నేషనల్ అవార్డు వచ్చిందని, అక్టోబర్ 8న అవార్డు తీసుకునేందుకు బెయిల్ ఇవ్వాలని ఆయన ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు అక్టోబర్ 6నుంచి 10వరకూ జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే లైంగిక ఆరోపణల నేపథ్యంలో జానీకి అవార్డును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా ఆయన మళ్లీ తనకు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన రంగారెడ్డి కోర్టు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సాక్ష్యులను ప్రభావితం చేస్తారనే నార్సింగి పోలీసుల వాదనతో ఏకీభవించింది. అలాగే ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని ప్రతివాదుల వాదన మేరకు దాన్నీ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చంచల్ గూడ జైలులో జానీ మాస్టర్ ఉన్నారు.

# ఏపీలో ముగిసిన మద్యం లాటరీ ప్రక్రియ



అమరావతి,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీ కి అనుగుణంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 3,396 మద్యం దుకాణాలకు రాష్ట్రవ్యాప్తంగా 89,882 దరఖాస్తులు వచ్చాయి. కాగా ఈ దరకాస్తులకు సంబంధించిన లాటరీ విధానాన్ని సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అయింది. కాగా పూర్తి బందోబస్తు నడుమ నిర్వహించిన ఈ లాటరీ కొన్ని ప్రాంతాల్లో జాతరను తలపించింది. ఉదయం నుంచి నిరాటంకంగా జరిగి లాటరీ విధానం మధ్యాహ్నం 3 గంటల వరకు పూర్తి అయింది. కాగా డ్రాలో మద్యం షాప్ లైసెన్స్ (దుకాణం) దక్కించుకున్న వ్యాపారులు.. 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలనే నిబంధన విధించారు. దీంతో డ్రాలో షాపులు వచ్చిన వారు ప్రస్తుతం నగదు సమీకరణ పనిలో పడ్డారు. గత ప్రభుత్వం పాత మద్యం పాలసీని రద్దు చేసి కొత్త పాలసీ నీ తీసుకొచ్చింది. కాగా ఈ రోజు లక్కీ డ్రాలో షాప్ లు వచ్చిన వారు. 16 నుంచి కొత్త షాప్ లో అమ్మకాలు జరుపుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ కొత్త మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి.. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో రూ.1,797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది.

# గద్దర సినిమా అవార్డులపై ప్రభుత్వం కసరత్తు

**-కమిటీ సభ్యులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి**



హైదరాబాద్,

గద్దర్ సినిమా అవార్డుల ఎంపికపై విధివిధానాలు ఖరారు చేయడానికి ప్రబుత్వం కసరత్తు చేపట్టింది. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అవార్డుల కమిటీ చైర్మన్ బి. నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ దిల్ రాజు, సలహా మండలి సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, గుమ్మడి వెన్నెల, తనికెళ్ళ భరణి, డి. సురేష్ బాబు, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాది రెడ్డి, హరీష్ శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి హనుమంత రావు, ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు లు పాల్గొన్నారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై కెటిఆర్ పరువు నష్టం

**-పరువుకు భంగం కలిగించినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి**
**-18వ తేదీకి వాయిదా వేసిన నాంపల్లి కోర్టు**





హైదరాబాద్,

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేరొన్నారు. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకుపైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగు తున్నానని తెలిపారు. రాష్ట్రానికి ప్రపంచ దేశాలనుంచి పెట్టుబడులు సాధించేందుకు రాష్ట్రం తరఫున విదేశాల్లో జరిగిన అనేక సమావేశాలకు హాజరయ్యానని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అంకితభావంతో పనిచేసి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సైతం అందుకున్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై మంత్రి సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని, ఆమె వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను, సోషల్ మీడియాలోని కథనాలను, పలు టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తంచేసి కోర్టుకు సమర్పించారు. పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు. కొండా సురేఖ గతంలో కూడా ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేసి, ఎన్నికల సంఘంతో చీవాట్లు తిన్న విషయాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలను రాజకీయపరమైన వ్యాఖ్యలుగా మాత్రమే కాకుండా ప్రణాళికబద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కేటీఆర్ తన పిటిషన్‌లోవిజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కోర్టును కోరారు. కాగా అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి సంచలనాన్ని సృష్టించాయో అందరికీ తెలిసిందే. అంతేకాకుండా కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి అనేక కామెంట్స్ కూడా చేశారు. ఈ క్రమంలో కొండా సురేఖ వ్యాఖ్యలపై కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు.

# దుర్గామాత ఊరేగింపులో కాల్పులు..

**ఒకరు మృతి, షాపులు, వాహనాలు దగ్ధం!**
**ఉత్తర్ ప్రదేశ్ భైరాచ్ జిల్లాలో ఘటన**




భైరాచ్,

దసరా పండుగ సందర్భంగా దుర్గామాత ఊరేగింపులో హింస చెలరేగింది. ఈ హింసలో తుపాకీ కాల్పులు జరిగి ఒక వ్యక్తి మరణించగా.. నిందితులు వాహనాలు, షాపులకు నిప్పంటించారు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలలోని భైరాచ్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. భైరాచ్ జిల్లాలోని మహసీ మండలంలో ఆదివారం దసరా పండుగ ముగింపు వేడుకల్లో భాగంగా కొందరు దుర్గామాత ఊరేగింపు చేశారు. అయితే ఊరేగింపులో జోరుగా డీజె సంగీతం పెట్టారు. అలా ఊరేగింపు తీసుకెళ్లే మార్గంలో ముస్లిం జనాభా ఉన్న ప్రాంతం వచ్చింది. ఆ ప్రాంతానికి చేరుకోగానే ముస్లిం వర్గానికి చెందిన కొందరు ఊరేగింపు డీజె మ్యూజిక్ తగ్గించాలని చెప్పారు. అలా చేయడం కుదరదని ఊరేగింపు వర్గం చెప్పడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంతో ఇరు వర్గాల మధ్య గొడవ పెరిగి దాడులు జరిగాయి. ఇంతలో వెనుక నుంచి ఎవరో తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ తగిలి రామ్ గోపాల్ మిశ్రా అనే 22 ఏళ్ల ఒక వ్యక్తి మరణించగా.. కొందరికి గాయాలయ్యాయి. దీంతో గొడవలో హింస చెలరేగింది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వకున్నారు. గుర్తు తెలియని కొందరు పరిసరాల్లోని బైకులు, ఇళ్లు, షాపులకు నిప్పంటించారు.బుల్లెట్ గాయంతో పడిపోయిన రామ్ గోపాల్ మిశ్రాని ఆస్పత్రికి తరలించగా.. డాక్టర్లు అతను చనిపోయాడని ధృవీకరించారు. దీంతో అతని కుటుంబం, మిత్రులు ఆస్పత్రి బయట నిరసన చేశారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. అప్పటి వరకు మృతదేహాన్ని తీసుకెళ్లేది లేదని ఆస్పత్రి బయటే నిరసన చేశారు. ఈ ఘటన గురించి తెలిసి జిల్లాలోని దుర్గామాత ఊరేగింపు చేసేవారందరూ నిందితులను కఠినంగా శిక్షించేంత వరకు విగ్రహాలు నిమజ్జనం చేసేది లేదని నిరసనకు దిగారు. ఈ ఘటన గురించి సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ పోలీస్ శాఖపై మండిపడ్డారు. దుర్గా మాత ఊరేగింపులో భద్రతగా ఉన్న పోలీసులు ఏం చేస్తున్నారని అడిగారు. నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

# ఇసుక అక్రమ దందా...
# ఆగేదెన్నడు...?





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

యథేచ్ఛగా ప్రకృతి సంపద ఇసుకను కొల్లగొడుతూ ఇసుక మాఫియాదారులు సొమ్ము చేసుకుంటున్నారు.వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, కొత్తపెల్లి,ఇల్లంద ఆకేరు వాగు పరివాహక ప్రాంతాలతో పాటు పట్టా,ప్రభుత్వ భూముల్లో ఇసుక అక్రమ రవాణా దందా మూడు పువ్వులు.. ఆరుకాయలు అన్నచందంగా నడుస్తోంది.అడిగే వారు అడ్డుకునే వారు లేకపోవడం తో కొంతకాలంగా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది.ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఇసుక మాఫియాదారులు రెచ్చిపోతున్నారు. జెసిబి,ఇటాచ్చిల సహాయంతో అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ఇసుక అక్రమదారులు లక్షల్లో జేబులు నింపుకుంటున్నారని సర్వత్ర సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వాగులో నుంచి ప్రతి రోజూ ఇసుక రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు సైతం అటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడపాదడపా రహదారులపై వెళు _న్న ట్రాక్టర్ల పై కేసు నమోదు చేస్తున్నారు తప్ప ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగానే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ సరిగా పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ తరహాలోనే వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి విమర్శించారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2014 లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత 2024 లో చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. నూతనంగా గ్రామీణ మండల జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీ సేకరణ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు కట్టకుండా పేదల ఇళ్లను కూల్చేన్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం కూడగట్టుకుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో రూ.లక్ష 80 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇంతవరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. రానున్న



రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతం పెరిగిందని పార్టీని కొనియాడారు. ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అధిక ఓట్లు రావడం విశేషమన్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కంపేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. ఇప్పుడు యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోంది. పెద్దలపై గౌరవం, దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. మరింత అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# హైడ్రా ఆగితే..హైదరాబాద్ మరో వయనాడ్

(మొదటి తరువాయి)

మీద కేటీఆర్, హరీష్ రావు, కిషన్ రెడ్డిలవి చిల్లర మాటలని ఫైర్ అయ్యారు. నిజామాద్ జిల్లాలో పర్యటించిన మహేష్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్ళలో యువతకు ఉద్యోగాలు ఇవ్వని బీఆరెస్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగలిచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేయటానికి బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం సహా బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఉక్కుపాదం మోపతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనను వివరిస్తూనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని అన్నారు. నిలిచిపోయిన ఎల్ఆర్ఎస్, మాస్టర్ ప్లాన్ అంశాలపై అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. లోకల్ బాడి ఎన్నికలను సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం, స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయన్నారు. పదేళ్లలో బీర్ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంతో రైతులు గుర్తించాలని సూచించారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని పీసీసీ చీఫ్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బి అర్ ఎస్ కు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నా యన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని తెలిపారు. మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివాదంపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పరకాలలో కార్యకర్తల అత్యుత్సాహం వల్లే ఇద్దరి మధ్య వివాదం చెలరేగిందన్నారు. మంత్రి , ఎమ్మెల్యే ఇరువురి తో మాట్లాడినట్లు తెలిపారు. ఈ అంశంపై మాట్లాడాలని ఇన్‌ఛార్జి మంత్రికి చెప్పామన్నారు. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి వివాదం పార్టీ అంతర్గత సమస్య త్వరలో సమసిపోతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పోచారం, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి పై మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. డీసీసీ అధ్యక్షునికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు నష్టం జరగకుండా సామరస్యంగా సమస్య పరిష్కరిస్తామన్నారు. ఆదివారం కొండా వర్గం రేవూరి వర్గం మధ్య ప్లెక్సీల వివాదం చెలరేగింది. దసరా బతుకమ్మ వేడుకల్లో ఏర్పాటు చేసిన ప్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ఎమ్మెల్యే పేరు పెట్టాలంటూ కొండ వర్గానికి రేవూరి అనుచరులు సూచించారు. రేవూరి ఫోటో లేకుండా ప్లెక్సీలు పెట్టడంతో ప్లెక్సీలను చించేశారు. ప్లెక్సీలు చించి వేసారంటూ రేవూరి అనుచరులపై కొండ వర్గం దాడికి పాల్పడ్డారు. దీంతో గాయాల పాలైన రేవూరి అనుచరులు కొండ వర్గంపై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కొండ అనుచరులను అరెస్ట్ చేశారు. ఆధారాలు లేకుండానే తమ కార్యకర్తలను అరెస్ట్ చేశారంటూ కొండ అనుచరులు పేర్కొన్నారు.. గీసుకొండా పోలీస్ స్టేషన్ పరిధిలో 16వ డివిజన్ నర్సంపేట రహదారిపై కొండా వర్గం ధర్నాకు దిగింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న తమ వర్గానికి చెందిన కార్యకర్తలను విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న కార్యకర్తలపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. సమస్య వివాదాస్పదం కాకుండా రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలకు నచ్చచెప్పి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. ఈ ధర్నాతో మరోసారి కొండ, రేవూరి ఆధిపత్య పోరు మరోసారి బట్టబయలైంది.

# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు

(మొదటి తరువాయి)

అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. రామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారో



చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానంలోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని 'ఎకో సెన్సిటివ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'సోర్స్ అఫ్ ద రివర్'పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్ట్‌ను విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం.. ÷ూసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అన్నివిధాలా సహకరిస్తాం

(మొదటి తరువాయి)

పెట్టబడులకు ఫాక్స్ కాన్ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కొంగరకలాన్ లో ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమై కంపెనీ పురోగతి, ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో ఫాక్స్ కాన్ కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో అన్ని విధాలుగా సహకరిస్తామని స్పష్టం చేశారు.

## క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

(మొదటి తరువాయి)

. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

## రాగల ఐదురోజులు వర్షాలు

(మొదటి తరువాయి)

అవకాశం ఉందని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడుతాయని చెప్పింది. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

(మొదటి తరువాయి)

దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ÷ాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.


## ఇంకా ఎన్ని కుటుంబాలు బలవ్వాలి



(మొదటి తరువాయి)

పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగనప్పటికీ.. తొమ్మిది మంది గాయపడి నట్టు రైల్వే అధికారి తెలిపారు. ఈ ప్రమాదంపై రైల్వేశాఖ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్టు దక్షిణ రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి (సీపీఆర్వో) శనివారం తెలిపారు. తిరువళ్లూరులో పట్టాలు తప్పిన కోచ్ లను తొలగించడంతోపాటు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెపాపరు. ఈ ఘటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా స్పందిస్తూ.. ప్రభుత్వం అటువంటి ఘటనలపై ఎటువంటి చర్యలూ తీసుకోవటం లేదని విమర్శించారు.

## డి పి ఆర్ ఓ ని కలిసిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**తరంగాలు, ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఉప్పెలి అరుంధతిని సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## బహుమతులు అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**
మండలం లోని సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా తమ్మడపల్లి (జి) గ్రామంలో మూడు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి మొదటి బహుమతి వేల్పుల యాదమ్మరెండవ బహుమతి నక్క రజితమూడవ బహుమతి పందిబోయిన లక్ష్మికి ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టిమేళ్ల కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మారపెల్లి ప్రభాకర్ ఉప సర్పంచ్ శేరిఫోద్దీన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాపర్తి చెంద్రయ్య సీఎం ముఖ్య నాయకులు గుండెబోయిన రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క అజేయ్ ఎండీ హాజ్మీయ దాసరి ఎల్లయ్య పందిబోయిన యాకయ్య కశిరబోయిన రాజు కొంతం సోమయ్య,స్టాలిన్ రాజయ్య సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లో ప్రవేశాలు.

**పినపాక/తరంగాలు**



మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటుచేసిన ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో అత్యధిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ (1 సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ), అడ్వాన్స్ . సి యన్ సి మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు ), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్సరాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న వారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ప్రవేశం పొందదలిచినవారు. http://iti.Telangana.gov.in లో ఆన్లైన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కి వచ్చి ప్రవేశం పొందగలరు. ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గం లోని యువతి యువకులు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

## నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన

### -డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రు నాయక్



**తరంగాలు -నర్సింహుల పేట**
నర్సింహులపేట మండలంలో ని జగ్గు తండా గ్రామపంచాయతీ లో అజ్మెరా శంకర్ నాయక్ గిరిజన తండాలకు సైతం సురక్షితమైన మంచినీరును అందించడంలో భాగంగా నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బ సోమిరెడ్డి , ఉపసర్పంచ్ రాజేందర్, కొమ్ము అనిల్, అశోక్ రెడ్డి, సీతారాములు నాయకులు, కార్యకర్తలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.
‘

# ప్రజావాణి పిటిషన్లు త్వరితగతిన పరిష్కరించాలి






### -వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా

**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
ప్రజావాణిలో వచ్చిన పిటిషన్లు త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,ఆర్డిఓ కృష్ణవేణి,జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 58 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించ గలిగిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, పరిష్కరించేందుకు వీలుగాని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారులకు వివరించి చెప్పే ప్రయత్నం చేయాల్సిందిగా జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి వేదికగా భానోత్ వీరన్న,నెక్కొండ మండలం దరఖాస్తుదారుడు ధరణి కరెక్షన్ నిమిత్తం దరఖాస్తు రాగా,పరిష్కరించేందుకు ధరణి ఆపరేటర్ చక్రధరకి పురమాయించగా వారు వెంటనే



పరిష్కరించడం జరిగింది. అందుకు దరఖాస్తుదారుడు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలోగా కాటన్, ప్యాడి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుట ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో కంటే ఈ సారి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తంగా రెవెన్యూ శాఖకి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు అదేశించడం జరిగిందన్నారు. ఎంజీఎం, సికేయం, ఏనుమాముల మార్కెట్ యార్డులలో ఇంద్ర మహిళా క్యాంటీన్ ఏర్పాటుకి లీడ్ బ్యాంక్ మేనేజర్, జి.యం ఇండస్ట్రీస్,డిఆర్డిఓ పిడి గార్లబ్ సమన్వయంతో మహిళా సంఘాలకు చేయూతనిచ్చేదిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్, వరంగల్ తాహాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ , కలెక్టరేట్ సూపరెంటెంట్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి





### -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తరంగాలు /మహబూబాబాద్:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిశిలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.
సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో,డేవిడ్ లతో కలిసి కలెక్టర్ ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఏదైనా శాఖ పరమైన సమస్యలు ఉంటే వారికి కావలసిన సమాచారం గైడ్ చేయాలని సూచించారు. ఈ సోమవారం నాడు రెవెన్యూ శాఖకు సంబంధించి 22, పంచాయతీరాజ్3, ఎస్టీ వెల్ఫేర్ 3, మున్సిపల్2, సివిల్ సప్లై 2, వైద్య ఆరోగ్యశాఖ 2, బ్యాంకింగ్ 2, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (46) దరఖాస్తులు ఈరోజు వచ్చాయని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు,డిసిఓ వెంకటేశ్వర్లు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీసీఈవో నర్మద, బీసీ వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిహెచ్ఓ మరియన్న,డిఎఓ విజయ నిర్మల, ఎల్డిఎం ఎస్ మూర్తి, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, డిఎంసిఎస్ క్రిష్ణవేణి, డిఎస్ఓ ప్రేమ్ కుమార్,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఈ ఉద్యోగం సాధించిన పొన్న వాసంతి

### -స్టేషన్ ఘనపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో వాసంతికి ఘన సన్మానం

**తరంగాలు ప్రతినిధి /స్టేషన్ ఘనపూర్ :**
ఏఈఈ ఉద్యోగం సాధించిన పొన్న వాసంతి ని స్టేషన్ ఘనపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పొన్న రేణుక రాజశేఖర్ దంపతుల కూతురు పొన్న వాసంతి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీటెక్ చదివింది. జనగామ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం చేస్తున్న క్రమంలోనే ఏఈఈ జాబ్ దక్కించుకుంది. పొన్న రాజశేఖర్ రేణుక దంపతులకు ఒక కుమారుడు కుమార్తె , కుమారుడు మైనింగ్ ఇంజనీరింగ్ చేసి చతిస్గడ్ రాష్ట్రంలో మైనింగ్ కంపెనీలో ఇంజనీర్



ఉద్యోగం చేస్తున్నాడు. కుమార్తె పొన్న వాసంతి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ చదివి కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఎన్నికై ఉద్యోగం చేస్తున్న క్రమంలో మళ్లీ ఉన్నత ఉద్యోగానికై రాసిన ఏఏఈ పరీక్షల్లో ఎన్నికై సందర్భంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి పొన్న ఉపేందర్, పొన్నరవి, పొన్న మధు కుమార్ , ఎలిషాల రాజేశ్వర్,పొన్న వెంకటయ్య, పొన్న బిక్షపతి, పొన్న సత్యనారాయణ, పొన్న శేఖర్,పొన్న దుబాయ్ శీను, పొన్న రాజు,టెంట్ హౌస్ రమేష్,పొన్న రమేష్ రైల్వే, పొన్న రాజు, పొన్న పెద్దరాజు, పొన్న గౌతమ్, పొన్న జై చందర్, పొన్న రమేష్ డ్రై క్లీనింగ్,మచ్చ శ్రీను రైల్వే, పొన్న రాజు, నూతనకంటి కొండన్న, పొన్న రాజు,పొన్న నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# హృదయాలను గెలిచిన రెవిన్యూ మణుగూరు టీం.

**-తుది పోరుకు రెండు అడుగుల దూరంలో ఓటమి**

**-సూపర్ 8 లో 1 పరుగు తేడాతో ఓటమి.**

**-మంగళవారం ఫైనల్స్..**



**పినపాక /తరంగాలు**
గోపాలరావుపేట దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది. ఆదివారం జరిగిన సూపర్ 8 మ్యాచ్ లో మణుగూరు రెవెన్యూ టీం (వియస్) పద్మాపురం పంచాయితీ మధ్య పోటి జరిగింది. ఈ మ్యాచ్ లో తొలిత బ్యాటింగ్ చేసిన పద్మాపురం పంచాయితీ టీం నిర్ణీత 8 ఓవర్ల లో 49 పరుగులు చేసింది.50 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన మణుగూరు రెవిన్యూ టీం ఒక దశలో విజయం వైపు వెళుతున్న క్రమంలో ప్రత్యర్థి జెట్టు కెప్టెన్ మెరుపు బౌలింగ్ ప్రదర్శన తో అడ్డు కట్ట వేశారు. చివరి ఓవర్ లో 11 పరుగులు అవసరం ఉండగా రెవిన్యూ టీం ప్రత్యర్థి జట్టు యువకులకు బలమైన పోటీ ఇచ్చారు.లక్ష్య చేదనలో ఒక్క పరుగు తేడాతో పరాజయం ఎదురైనప్పటికీ ప్రేక్షకుల మనసులను గెలిచారు. దీంతో తుది పోరుకు రెండు అడుగుల దూరంలో వారికి బ్రేక్ పడింది. ఈ సందర్భంగా తహసిల్దార్ రాఘవ రెడ్డి మాట్లాడుతూ 50 టీములు పాల్గొన్న ఈ టోర్నీలో సూపర్ 8 లో మనం పాల్గొనడం గర్వకారణం అని వారి టీం క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.క్రీడలు తిలకించడానికి వొచ్చిన అభిమానులకు టోర్నమెంట్ నిర్వాహకులు ప్లేయర్స్ , ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చక్కటి వసతులు కల్పించారు అని వారి కి కృతజ్ఞతలు తెలిపారు. తరువాత బయ్యారం పోలీస్ మరియు నవీన్ బాబు11(కూనవరం)మధ్య పోటి జరగగా మొదటగా బ్యాటింగ్ చేసిన పోలీస్ టీం 60 పరుగులు చేయగా 61 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కూనవరం టీం కి మొదట్లో నే మెయిన్ వికెట్స్ కోల్పోవడం తో గట్టి దెబ్బ తగిలింది. తొలి రెండు ఓవర్లలో ఎస్ఐ రాజ్ కుమార్ మరొక సారి రెండు వికెట్స్ పడగొట్టారు.దింతో మొత్తం బయ్యారం పోలీస్ గెలుస్తుందని ఊహించినప్పటికి చివరి ఓవర్ లో కూనవరం విజయానికి పదమూడు పరుగులు అవసరం ఉండడంతో మొదటి బంతి కి ఒక పరుగు నవీన్ బాబు అందించగా వారి కెప్టెన్ భారీ సిక్సర్ తో వారి టీం లో ఆశలు తెప్పించారు. అలాగే ఆఖరి ఓవర్లో నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ మ్యాచ్ లో చివరికి డ్రా గా ముగిసింది. అప్పటికె లైట్ ఫెయిల్ కావడం తో తిరిగి వారికి రీ మ్యాచ్ సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అది అలా ఉండగా అంతకంటే ముందు బయ్యారం మరియు కటాపూర్ మధ్య బీకర పోరు జరిగి ఆ మ్యాచ్ కూడా డ్రా గా ముగిసింది సూపర్ ఓవర్ లో బయ్యారం పంచాయతీ విజయం సాధించింది. ఆదివారం జరిగిన అన్ని మ్యాచ్లు కూడా అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. క్రీడలను తిలకించడానికి వివిధ గ్రామాల నుండి అభిమానులు రావడం తో గ్రౌండ్ మొత్తం జనలతో నిండి పోయింది.



తుది పోరు మంగళవారం 15/10/2024 మధ్యాహ్నం 2 గంటలకు ఫైనల్ నిర్వహించబడును.
ప్రథమ బహుమతి 30,000/-ంసీల్డ్ ద్వితీయ బహుమతి15000ంసీల్డ్ ( ఈ రెండు బహుమతులను పోలోజు రామయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి అందిస్తున్నారు. తృతీయ బహుమతి 10,000/-ంసీల్డ్ ఈ బహుమతి ని బండారి శ్యాంప్రసాద్ ( అసిస్టెంట్ జనరల్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ )గోపాలరావుపేట వారు అందిస్తున్నారు.రేపు మధ్యాహ్నం క్రీడాలకు విచ్చేసిన అభిమానులకు క్రీడాకారులకు భోజన సదుపాయం కలదు.ఈ సదుపాయాన్ని శ్రీచైతన్య డైరెక్టర్ బొలిశెట్టి కృష్ణ గారు ఏర్పాటు చేశారు. చివరి రోజు క్రీడాలను తిలకించడానికి అందరూ హాజరు కాగలరని కోరుతున్నాం.

## వాజీద్ ను పరామర్శించిన నల్లమోతు సిద్ధార్థ...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు వాజీద్ గత కొంతకాలముగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకొని వారి స్వగృహానికి లిమిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ వెళ్లి వాజీద్ ఆరోగ్య క్షేమాలు అడిగి డాక్టర్లు ఇచ్చిన సలహాలు పాటించి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారి వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, కార్మిక విభాగం అధ్యక్షులు అయిల వెంకన్న, పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, తీరంశెట్టి కోటేశ్వర రావు శివ తదితరులు ఉన్నారు..

## ధ్వంసం అయినా నిఘా నేత్రం పట్టించుకోనిఅధికారులు.



**తరంగాలు -నర్సింహులపేట**
మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలకు గత ప్రభుత్వ పరిపాలనలో గ్రామపంచాయతీ నిధుల నుండి సుమారు 60.000వేల నుండి90.000 వేల రూపాయలు గ్రామాలలో అభివృద్ధిలో భాగంగా రక్షణ కొరకు గ్రామాలలో నేరాలను అరికట్టేందుకు ప్రధాన కూడలి మార్గం దగ్గర సి సి ఫుటేజ్ ఏర్పడడం చేయడం జరిగింది కానీ కొన్ని చీకటి వ్యాపారస్తులు నిఘా నేత్రాలను ధ్వంసం చేసి వారి చీకటి వ్యాపారాలు అభివృద్ధి చేస్తున్నట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు.

## చందాల లక్ష్మమ్మ దశ దిన కర్మ లో పాల్గొని నివాళులు అర్పించిన...

**-నల్లమోతు సిద్ధార్థ**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన చందాల అంజి తల్లి చందాల లక్ష్మమ్మ ఇటీవల పరమపదించినారు. సోమవారం ఆమె పెద్దకర్మ వారి స్వగృహం వద్ద కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ టీఆర్ఎస్ పార్టీ యువ నేత నల్లమోతు సిద్ధార్థ చందాల లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, లక్ష్మమ్మ జీవితంలో కష్టసుఖాలను సమర్థంగా ఎదుర్కొన్న సాధనామూర్తి అని కొనియాడారు. సిద్ధార్థ వెంట డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జడ్పిటిసి కుర్రా సేవియా నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ అడవిదేవులపల్లి మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ పేర్ల లింగయ్య, మరియు ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ పెద్దకర్మలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## కోతుల బెడద కు శాశ్వత పరిష్కారం చూపించాలి




**తరంగాలు/ నడికూడ**
పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం ముస్తాల పల్లి గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పాలు కావడం జరుగుతుంది. కోతుల బెడద కు శాశ్వత పరిష్కారం చూపించాలి అని పంచాయతి కార్యదర్శి కి వినతి పత్రం అందచేసిన ముస్త్యాలపల్లి గ్రామ యువత ఈ సందర్భముగా పంచాయతీ కార్యదర్శి కరుణాదేవి మాట్లాడుతూ గ్రామ సభ ఏర్పాటు చేసి, దీనిని ప్రధాన అంశంగా లేవనెత్తి, గ్రామ పెద్దల నిర్ణయాల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం అని, అదే విధంగా గ్రామ అభ్రిద్ధి లో యువత ముందు ఉండాలి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్తలపల్లి గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి...





**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తరంగాలు/మహబూబాబాద్:**
జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలు,మన ఊరు – మన బడి,పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గుర్తించబడి కొనసాగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు, (438) అమ్మ ఆదర్శ పాఠశాలల, త్రాగు నీరు,సరఫరా, టాయిలెట్స్,విద్యుత్ సరఫరా, మైనర్ రిపేర్స్,బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, పనులు, (315) మన ఊరు – మన బడి, క్రింద కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, పెయింటింగ్స్, గ్రీన్ చాక్ బోర్డు, టేబుల్స్, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర పనులలో పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్,టీజీ డబ్ల్యూఐసి, శాఖలను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, పనులను పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు హ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో (ఇన్చార్జి) డిఈఓ శ్రీరాములు, ఈఈ పంచాయతీరాజ్, విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి, భీమ్లా నాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, వీరభద్రం, ఈఈ టీజీ డబ్ల్యూఐసి, నరేందర్, సిపిఓ సుబ్బారావు, వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు లో డీఎస్సీ ఉపాధ్యాయుల అభినందన సభ

**-ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో లో సత్తుపల్లి నియోజకవర్గం నుండి 2024 నూతన డీఎస్సీ ఉపాధ్యాయులు సుమారు 100 మంది కీ కల్లూరు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు కు శుభాకాంక్షలు తెలియజేసారు.ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే వారు చాలా మంది నీరు పేద కుటుంబాల వారు వుంటారు. అటువంటి చిన్నారులను చదువుల్లో తీర్చిదిద్దాలి అని నూతన ఉపాధ్యాయులు కు తెలిపారు.పాఠశాలల్లో చిన్నారులకు నూతన ఆధునికి విద్యా, పరిజ్ఞానం అందించటం లో కృషి చెయ్యాలి అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల కు రాజి లేని సహాయం అందిస్తుంది అని,ఎటువంటి అవసరం వున్నా మా వంతు పూర్తి సహకారం అందిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కల్లూరు. ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, కల్లూరు టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు, కార్యదర్శి, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్ర రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**తరంగాలు న్యూస్ తొర్రూర్....**
ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో తొర్రూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ సందడి చేశారు. పాఠశాల ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొర్రూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కొండేటి రవి, ఆర్కే రామకృష్ణ, దయాకర్, ఏర్పుల మధు, ఏనుగంటి రజిత, కుంట కొమ్ము రాజేశ్వరి, అల్వాల రమ, గుంటి ప్రసన్న గౌతమి తదితరులు పాల్గొన్నారు... పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సోమవారం తెలంగాణఉద్యమకారుల ఫోరం నాయకులు,ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సంగిశెట్టి క్రిస్టఫర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్యలు కలిసి ప్రభుత్వంఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు నోములశంకర్,గంగ దారి సత్తయ్య మల్లం వెంకన్న శ్రీనివాసచారి స్వామి గంధమల్ల గోపాల్ కదిరేనిస్వామి చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్,మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,మంత్రి,స్పీకర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని, హైదరాబాద్ లోని వారి వారి నివాసములలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ దసరా సందర్భంగా చీరల పంపిణీ చేసిన మల్లెల ఫౌండేషన్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 12 వ వార్డులో సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12 వ వార్డు ఆడపడుచులకు గడప గడపకు చీరలు పంపిణీ చేసిన మల్లెల ఫౌండేషన్ చైర్మన్ 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్.

## పండుగకు స్పెషల్ బస్సుల పేరిట ఆర్టీసీ దోపిడీ

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన(పేరు చెప్పటానికి నిరాకరించారు)ప్రయాణికుడు తేదీ :14-10-2024 తేదీన హైదరాబాద్ లోని ఉప్పల్ ఎక్స్ రోడ్డు వద్ద జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో భువనగిరికి టికెట్ తీసుకోగా 100/-రూపాయల టికెట్ కొట్టినారు. 50/-రూపాయలే కదా!అనగా స్పెషల్ బస్సు అంతే ఉంటది అని అన్నారని తెలిపారు. మహిళలకు ఉచితం ప్రయాణం అంటూ ఇలా ఇతరుల వద్ద నుంచి ఇలా ముక్కు పిండేసి వసూలు చేయడం ఏమిటి అంటున్న ప్రయాణికులు. మామూలు టైంలోనే బస్సులు సరిపోవడం లేదు పండుగల సమయంలో స్పెషల్ అంటూ అదనపు బస్సులు ఏలా వచ్చినవో ఆర్టీసీ అధికారులకే తెలియాలి అంటున్న ప్రయాణికులు.

## 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలో భారత్ కు వెండి పతకం సాధించి పెట్టిన - అంబోజు అనిల్ కుమార్

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**


మలేషియా కౌలానాపూర్ ఏం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగే 36వ మలేషియా మాస్టర్ ఛాంపియన్షిప్ అథ్లెటిక్స్-2024 పోటీలలో ఇండియా టీం తరపున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ టీమిండియా తరపున మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో4ఌ400 మీటర్ల రిలే పరుగు పందెంలో టీమిండియా కు వెండి పతకం సాధించి పెట్టాడు. అంబోజు అనిల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సహచర మిత్రులు మరియు గ్రామస్తులు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**పినపాక/తరంగాలు**


పినపాక నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) మణుగూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ అన్నారు. ఎంతోమంది వర్కింగ్ జర్నలిస్టులు సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో నివసిస్తున్నారని, జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరడం లేదని అన్నారు. జీతభత్యాలు లేకుండా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తూ జీవనం సాగిస్తున్న ఎంతోమంది జర్నలిస్టులకు తలదాచుకోవడానికి సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించి మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ విషయంపై స్పందించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను అమలు చేయాలని కోరారు.

## మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి......

**-జాజుల లింగంగౌడ్ డిమాండ్**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
వరంగల్ జిల్లా దేశాయిపేట వద్ద ఉన్న సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పట్టణంలోని సాగర్ రోడ్డులో గల పూలే విగ్రహానికి పాలభిషేకం చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర?పు చర్యగా జాజుల అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటివి పునరావృతం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి ఎం.డి ఫారూక్,దేవతల సైదులు,నామ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమేశ్వర స్వామి బోనాల పండుగకు హాజరైన

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్**



**తరంగాలు /నల్లబెల్లి:**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కంఠమేశ్వర స్వామి బోనాల పండుగకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గీత కార్మికులు తెల్లని దోతి,తెల్లని బనియన్,తువ్వాల ధరించి కొత్త బిందెలో పరి శుభ్రమైన నీరు పోసి తలపై ఎత్తుకొని, మహిళలు పసుపు చీర ధరించి ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో శ్రీ కంఠ మేశ్వర ఆలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయంలో శ్రీ కంఠమేశ్వర స్వామి సూరమాంబ రేణుక ఎల్లమ్మ, జమదగ్ని వనం మైసమ్మలకు భక్తులు భక్తిశ్రద్ధలతో జాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గీత కార్మికులు కుటుంబ సభ్యులు, బంధువులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు,మాజీ ఎంపిపి. కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ బూర కృష్ణ గౌడ్, కమిటీ సభ్యులు చిర్ర రమేష్ గౌడ్, పొన్నం రవి గౌడ్,కక్కెర్ల శ్రీ దర్ గౌడ్, కొలగాని జంపయ్య గౌడ్, ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్, అనంతుల సాంబయ్య గౌడ్, గండు చంద్ర మోహన్ గౌడ్, బూర రాజగౌడ్,అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, పెరుమాండ్ల శ్రీ రాం గౌడ్,మాజీ సర్పంచ్ ఊటుకూరి లక్ష్మి -అశోక్ గౌడ్, పెరుమాండ్ల సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**-సూదగానీ ఫౌండేషన్ సహకారంతో 50 కిలోల బియ్యం అందచేత...**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో శనిగరం బాలయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్. వారి సహకారంతో మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు , బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగుంటి కొమరయ్య , కార్మికశాఖ అధ్యక్షులు కానుగుంటి సోమలు , యువజన విభాగం అధ్యక్షులు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్ , నాయకులు వల్లల రామచంద్రూ , మంత్రి దేవులు , గంధమల్ల ఎల్లయ్య , గంధమల్ల చంద్రయ్య , యువజన విభాగం నాయకులు గంధమల్ల నాగరాజు , గంధమల్ల మల్లేష్ , మల్లెల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# అరె క్షత్రియ యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**తరంగాలు/ నడికూడ**

నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామం లో నూతనంగా ఆరె క్షత్రియ యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా లాండిగే.ప్రశాంత్, ప్రధానకార్యదర్శి గా దేవనాడి నరేష్, ఉపాధ్యక్షులు గా తిప్పారపు రాజుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికైన ఆరె క్షత్రియ యువజన సంఘం అధ్యక్షుడు లాండిగే ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కార్యక్రమాల లో అరె క్షత్రియ యువజన సంఘం నుండి స్వచ్ఛందంగా మాకు తోచినంత సహాయాన్ని అందచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాజకీయాలకి అతీతంగా పాల్గొంటాం అని తెలియజేయడం జరిగింది. అదే విధంగా గ్రామం లోని యువకులు పాల్గొని వారికి తోచిన సలహాలు సూచనలు ఇవ్వాలి అని తెలుపడం జరిగింది..ఈ విధంగా ముందుకు వచ్చిన యువతని అభినందిస్తూ పలువురు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పిల్లులు, పాములకు అవాసంగా పరకాల లైబ్రరీ

**-దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకోని లైబ్రేరియన్**

**-వైరస్ వ్యాధులు వస్తాయని భయాందోళనకు గురవుతున్న పాఠకులు**





**తరంగాలు/ పరకాల**

హన్మకొండ జిల్లా పరకాల పట్టణలోని పరకాల శాఖా గ్రంథాలయం లో పాములు, పిల్లులకు అవాసంగా మారి అక్కడ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులకు దిన దిన గండంగా పరిస్థితి దాపురించింది. రోజూ భయాందోళనకు గురి అవుతూ ప్రిపేర్ అవుతున్నారు. ప్రతీ రోజు గ్రంథ పాలకుడు రాజేంద్రప్రసాద్ కు చెప్పినా కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అభ్యర్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. గ్రంథ పాలకుడు వచ్చేదే వారానికి రెండు రోజులు అందులో ఆయారం గాయారం అన్నట్టు ఉంటది ఆయన వ్యవహారం. ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరకాల లైబ్రరీలో సమస్యలు పరిష్కరించాలని , నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న లైబ్రేరియన్ పై చర్యలు తీసుకోవాలని వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులు కోరుతున్నారు.

# ఘనంగా కందికృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:**

చెన్నారావుపేట గ్రామం నెం 1 కాలనీకి చెందిన కృష్ణ చైతన్య యువ సైన్యం,బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ యువ నాయకుడు కందికృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనతో భారీ కేక్ కట్టింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ,పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. యూత్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరిన సీఎం క్రీడా టార్చ్.

**భూపాలపల్లి, తరంగాలు**




సీఎం - 2024 టార్చ్ రిలే ర్యాలీ సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకుంది. ఈర్యాలీని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జండా ఊపి ప్రారంభించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా క్రీడాకారులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్**



**తరంగాలు - డోర్నకల్ ఆర్సి**

ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు.సోమవారం ఉదయం డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించారు. మొదట పోలీస్ సిబ్బంది యొక్క గౌరవ వందనం స్వీకరించరు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు, పోలీస్ సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్ (రెసిప్షనిస్ట్ )రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు, సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు, e-cops రైటర్ రూమ్ లొ విధులు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని



సూచించారు. చివరిగా ఎస్పీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.ఐ వంశీదర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలోని రెండో వార్డులో ఇందిరమ్మ కమిటీ నియామకం



**తరంగాలు/పరకాల**

సోమవారం రోజున స్థానిక పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే రీతిలో స్వర్గీయ ఇందిరమ్మ పేరిట రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదలకు న్యాయం చేసే రీతిలో ఇందిరమ్మ రాజ్యం మళ్లీ తీసుకొచ్చినటువంటి వారు మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వల్ల, బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా ఇందిరమ్మ ఇండ్లను ఒక వరంగా ఇస్తున్నటువంటి వారికి కృతజ్ఞతలు తెలుపుతూ. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం రోజున పరకాల పట్టణంలోని రెండో వార్డులో ఇందిరమ్మ కమిటిఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ ఒంటెరు చిన్న సారయ్య ,పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు బొచ్చు రవి, బొచ్చు మోహన్, మడికొండ లలిత, బొచ్చు కట్టయ్య, మడికొండ చందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల పై దాడులు.

**-మాదిగలను ద్రోహించిన వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

ఎమ్మార్పీఎస్ మేడి పాపయ్య. ఆదేశాలమేరకు ఈరోజు చెన్నారావుపేట మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల పెళ్లి ఉప్పలయ్య మాట్లాడుతూ' వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో మాదిగల పైకి వచ్చి చొరబడి రెడ్డి కులస్తులు.మహిళలపై దురుసుగా ప్రవర్తించడం జరుగుతుంది. మాదిగ యువకులను.కులం పేరుతో దూషించిన తిట్టడమే కాకుండా దాడి చేసిన సందర్భాలు ఎన్నోఉన్నాయి.గతంలో ఉప్పరపల్లి గ్రామంలో కట్కూరి రాజిరెడ్డి. వట్టే రవి కిరణ్ రెడ్డి. వట్టే శ్రీనివాసరెడ్డి. దొనకొండ కర్ణాకర్ రెడ్డి.ల ఆగడాలకు అడిగే దిక్కే లేకుండా పోయింది.గతంలో వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్నప్పటికీ చైతన్యవంతమైన ప్రశ్నించే తత్వం ఉన్నప్పటికీ మాదిగ కులం పేరుతో దూషించడం కాకుండా ప్రత్యేకంగా దాడులు చేయడం జరుగుతుంది. ఇట్టి విషయం పోలీస్ అధికారులు దళితులందరినీ అవగాహన సదస్సు ఏర్పాటు దాడులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్విండ్ల అనిల్. నర్విండ్ల ప్రవీణ్. గుండెల్ని రాజు. తాటికాయల కొమ్మలు. నర్విండ్ల కొమ్మలు. మేకల బిక్షపతి. చిలపాక మొగిలి. చిలపాక పెద్ద యాకయ్య. మంద చెరలు . చిలపాక స్వామి. పులి సాంబయ్య. బొమ్మెర సాంబయ్య. చిలపాక బాబు. మంద కుమార్. బొమ్మెర నరేందర్. తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ సి ఏ బి సి డి వర్గీకరణ ను కమిటీల పేరుతో కాలయాపన చేయద్దు..

**-మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి..**

**-రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ లలో మాదిగ జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత కల్పించాలి..**

**-తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్.**

**తరంగాలు/ పరకాల**



సోమవారం రోజున పరకాల మండలం కేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శికోడెపాక భాస్కర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్ పాల్గొని మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వెంటనే ఎస్ సి ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలని ,కమిటీల పేరుతో కాలయాపన చేస్తే ఊరుకోమన్నారు. రాష్ట్రంలో ఒక మాదిగ మంత్రి కూడా లేకపోవడం మాదిగల పై చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతున్నదన్నారు. మాదిగ వర్గానికి ఒక మంత్రి పదవి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేసారు.రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ లలో మాదిగ జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ పవన్ ఒంటెరు రవి చంద్ర టౌన్ నాయకులు బొచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్.

-మచ్చలేని నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి.
-విభజన రాజకీయాలు చేయని నాయకుడు.
-మంత్రి కొండా సురేఖ సంయమనం పాటించాల్సింది.
-కార్యకర్తల అందరి కృషితోనే కాంగ్రెస్ గెలుపు.
-మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,

**తరంగాలు/ పరకాల**

పరకాల అసెంబ్లీ నియోజకవర్గానికి నాయకుడు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అని, ఆయనకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత నాయకులు ,కార్యకర్తల అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం రోజున పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అందరి కృషితోనే పరకాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, అన్ని రకాలుగా అభివృద్ధిలో వెనుకబడిన పరకాలను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు గత పది నెలల కాలం నుండి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ధర్మారంలో జరిగిన దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనిల్ పై దాడి చేయడం బాధాకరమని దీన్ని ఖండిస్తున్నాం అని తెలిపారు. నిన్న జరిగిన సంఘటనలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యకర్తలకు నచ్చ చెప్పాల్సి ఉండేదని తెలిపారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేతో పాటు మంత్రి కొండా సురేఖ సహకారం కూడా అవసరం అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను కొత్త ,పాత అనే తేడా లేకుండా అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని కార్యకర్తలను విభజించే వ్యక్తి కాదు అని తెలిపారు. ధర్మారం ఘటనను కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరుగా చూడొద్దని ఆయన కోరారు. రాజకీయ జీవితంలో రేవురి ప్రకాష్ రెడ్డిది మచ్చలేని చరిత్ర అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో ప్రతి కార్యకర్త కృషి ఉందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన పది నెలల కాలంలో ఏనాడూ రేవూరి , కొండ , ఇనగాల వర్గమని ఎప్పుడు చూడని నాయకుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొలుగురి భిక్షపతి తో పాటు నడికూడ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, పోరండ్ల సంతోష్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాద్, సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మడికొండ శ్రీనివాస్, నల్లెల అనిల్ కుమార్, మహిళా కమిటీ సభ్యులు లక్కం వసంత,గొట్టే రమేష్,సూదమల్ల కిషోర్, ఒంటెరు శ్రవణ్,పోరండ్ల వేణు,ఆలేటి రాజు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగి రాపర్తి ప్రసాద్ కు నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

-మీడియా జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి రాపర్తి ప్రసాద్ ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పార్థివ దేహన్నా ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మున్సిపల్ మాజీ కార్పొరేటర్ తోట వీరభద్రం,యువజన సంఘం జిల్లా నాయకులు హరీష్,జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.హైద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ వద్ద పార్థివ దేహానికి నివాళులర్పించారు.రాపర్తి ప్రసాద్ కు నలుగురు కుమార్తెలు,కుమారుడు రాపర్తి రాజా ఉన్నారు.రాపర్తి రాజా జిల్లాలోనే యువజన సంఘం నాయకులుగా పేరుప్రఖ్యాతలు ఉన్నాయి.హాస్పిటల్ వద్ద నివాళులర్పించిన వద్దిరాజు రవిచంద్ర కుటుంబానికి సానుభూతిని తెలియ పరిచారు.

# ఐ ఎన్ టి యు సి ఎఫ్ సి ఐ హమాలీ లపై దౌర్జన్యనికి నిరసనగ ఎఫ్ సి ఐ గోడం ముందు దర్న



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

స్థానిక ఖమ్మం నగరంలోఈ రోజు అయ్యన్ టి యు సి ఎఫ్ సి ఐ హమాలీ లపై దౌర్జన్యంగా కొంతమంది రాజకీయ దళారుల సహకారంతో పని గుర్తింపు కార్డులు ఉన్న లోపలికి అనుమతించమని వారిని కొట్టి బయటకు నెట్టడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు వెంటనే అక్కడికి చేరుకొని జరుగుతున్న అన్యాలపై ఎఫ్ సి ఐ గోడాన్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది. తదనంతరం 3 వ పట్టణ సిఐ కి పరిస్థితి వివరించి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం డి వై.పాషా,జిల్లా సెక్రెటరీ గజ్జి సూరిబాబు,నగర హమాలీ అధ్యక్షులు కలిమేళ భద్రం,నగర ఉపాధ్యక్షులు ఎండి.ఫజల్,నగర సెక్రెటరీ సైదుబాబు,జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ
-అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు,బయో మెట్రిక్ అటెండెన్స్,వివిధ అంశాలపై సమీక్ష



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.టేకులపల్లి ప్రాంతానికి చెందిన శారద తనకు కుట్టు మిషన్ శిక్షణ ఇన్స్ట్రక్టర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరానికి చెందిన పి.దేవీ కరుణ తనకు సొంత ఇంటి జాగా లేదని,ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,కలెక్టరేట్ ఐ విభాగానికి రాస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి రెవెన్యూ గ్రామ వాసి జొన్నలగడ్డ రాములు తన తల్లి పేరుపై ఉన్న పట్టా మీద సర్వే నెంబర్ 10 గుంటల భూమిలో 2 గుంటలలో అమ్మవారి దేవాలయం నిర్మాణం చేయగా,మిగిలిన భూమి ఆక్రమించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రయత్నిస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా అధికారులతో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బయో మెట్రిక్ అటెండెన్స్, వివిధ అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో అధికంగా పెండింగ్ ఉన్న ప్రజావాణి దరఖాస్తులను అదనపు కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించి దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలో పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రభుత్వ అధికారుల, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పై అదనపు కలెక్టర్ సమీక్షించారు.బయో మెట్రిక్ అటెండెన్స్ తక్కువ నమోదు కావడం పట్ల అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ సిబ్బంది రెగ్యులర్ గా బయో మెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ఫీల్డ్ స్టాఫ్ ప్రభుత్వ కార్యాలయాలకు నివేదికలు సమర్పించే సమయంలో కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రతి శాఖ అధికారి వారి పరిధిలోని సిబ్బంది అటెండెన్స్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, పదవీ విరమణ పొందే వారికి కలెక్టరేట్ సమావేశం మందిరంలో సన్మానించడంతో పాటు రిటైర్మెంట్ రోజే బెనిఫిట్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని,దీనికి సంబంధించి జిల్లా అధికారులు తమ కార్యాలయ పరిధిలో రిటైర్ అయ్యే వారి వివరాలు నిర్దేశిత ఫార్మాట్ లో వెంటనే అందజేయాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ.దీక్ష రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ,జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం ఒకే కార్డుతో ఎన్నో బహుళ ప్రయోజనాలు

-ఫ్యామిలీ డిజిటల్ కార్స్ తో ఎన్నో లాభాలు
-వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ అందించే పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట మండలం యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వన్ స్టేట్ వన్ కార్డ్ పేరుతో ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారన్నారు. తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకొచ్చిందని, సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కాన్సెప్ట్ తోనే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ప్రతి పేదవాడికి కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలు కుల్ల యాకాంతం వివరించారు. రేషన్ సరుకులు,ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతుబంధు,రైతు బీమా,లకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్డు కుటుంబానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు. కొత్తగా పెళ్లయిన వారు, మరియు,మృతి చెందిన వారి,వివరాలు కార్డులో సులభంగా అప్డేట్ చేయవచ్చు అని అన్నారు. గ్రామాల నుండి ఉపాధి కోసం పట్టణాలు హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చిన పేదలు తాము ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకుని మెసులుబాటు ఈ కార్డు ద్వారా కలుగుతుంది అన్నారు.ఈ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని కుల్ల యాకాంతం అన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల
-పెండింగ్ అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలి
-రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ.17.50 లక్షలతో రజబ్ అలీ నగర్ లో చేపట్టిన అంతర్గత (6) సి.సి.రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు,రూ.30 లక్షలతో ఎన్.వి.బంజరలో చేపట్టిన (7) సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు,రూ.87 లక్షలతో పంగిడిలో చేపట్టిన (22) సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, డ్రైన్,రోడ్డు నిర్మాణ సమయంలో లెవల్స్ సరిగ్గా మెయింటైన్ చేయాలని లేని పక్షంలో మరిన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి అధికారులకు సూచించారు.గుడిసెలు,రేకుల షెడ్ల లలో ఉంటున్న వారి వివరాలు అందజేస్తే వారికి అర్హత మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.రఘునాథ పాలెం మండలంలో పోడు పట్టాలు జారీ చేసిన గిరిజన రైతులు వారి పొలాల్లో వేసుకున్న బోర్లకు విద్యుత్తు కనెక్షన్ అందజేసేందుకు అవసరమైన అనుమతులు వెంటనే జారీ చేయాలని మంత్రి గిరిజన శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.సర్వే జరిగి మిగిలి ఉన్న పోడు భూముల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి గిరిజన అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో ఆదేశించారు. రఘునాథపాలెం మండలంలో పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని,అవసరమైన నిధులను ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.2 లక్షలకు పైగా ఉన్న రుణాలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటిస్తుందని,దాని ప్రకారం లబ్ధిదారులు 2 లక్షల



పైన ఉన్న రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తుందని అన్నారు.ఎన్.వి. బంజార గ్రామంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు ఉన్న పొలాల్లో వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామంలో అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రి విద్యుత్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ డి.ఈ.యు. మహేష్ బాబు, ఏ.ఈ.జే. చిరంజీవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పుపై న్యాయపోరాటయోచనలో ప్రజా ఏక్తా పార్టీ

-విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి.

-అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని చిన్నదిగా చేసే కుట్ర జరుగుతుంది .

-తెలుగువారిని ప్రపంచం గుర్తించేలా చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు.

-రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని పునసమీక్షించాలి.

-తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్పు కు సంబంధించి క్యాబినెట్ నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేస్తాం ప్రజా ఏక్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల శ్రీనివాస్.



హైదరాబాద్ తరంగాలు

తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మార్చాలని తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజా ఏక్తా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఈ విషయంపై స్పందించారు. తెలుగు సంస్కృతికి,భాషావికాసానికి సాహిత్య సంపదను అందించిన పొట్టి శ్రీరాములు పేరు మీద ఉన్న తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు ప్రతిపాదనను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని ఆయన పేర్కొన్నారు.తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు దురుద్దేశంతో మరియు రాజకీయ ప్రయోజనాలతో కూడి ఉందని ఆయన ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి పేరు మార్పు నిర్ణయం తెలుగు సంస్కృతి పరిరక్షణకి పెద్ద దెబ్బ అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చకుండా తెలుగు భాషా వికాసం కోసం పనిచేయాలి అని ఆయన హితవు పలికారు. యావత్ తెలుగు ప్రజల కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని,ఆయన ప్రాణ త్యాగాన్ని చిన్నదిగా చేసే కుట్ర జరుగుతుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోజు ఆయన చేసిన ప్రాణ త్యాగం ఫలితంగానే రెండు తెలుగు రాష్ట్రాలు ఇంతలా అభివృద్ధి చెందాయి అని బోనాల శ్రీనివాస్ పేర్కొన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు శంషాబాద్ విమానాశ్రయానికి కానీ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కమిటీలకు కానీ, మరే ఇతర ప్రభుత్వరంగ సంస్థలకి కానీ పెట్టాలని ఆయన సూచించారు.పేరు మార్పు విషయమై తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల తరఫున ప్రజా ఏక్తా పార్టీ కోర్టులో సవాల్ చేస్తుంది అని ఆయన స్పష్టం చేశారు.న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు,రెండు-మూడు రోజుల్లో పిల్ దాఖలు చేయనున్నట్లు బోనాల శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణలో ఒక సామాజిక వర్గానికి సంబంధించిన రాజ్య స్థాపనకు కుట్ర జరుగుతుంది అని కొద్ది రోజుల్లో పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచుతామని బోనాల శ్రీనివాస్ పేర్కొన్నారు.అలాంటి చర్యలను తెలంగాణ సమాజం ఉపేక్షించదు అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పాఠశాలలను ఒకే గొడుగు కిందికి తెస్తాం

-కుల మత భేదాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

-ఇన్సూరెన్స్ లపై ఇబ్బందులు తొలగించండి

-పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి



వనపర్తి తరంగాలు

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి అధ్యక్షతన వనపర్తి జిల్లా ఐ .డి. ఒ.సి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో ఆయన ఎస్సీ,ఎస్టీ,బిసి మరియు మైనార్టీ పాఠశాలను ఒకే గొడుగు కిందికి తేస్తామని కులమత బేధాలులేని సమాజాన్ని నిర్మిస్తామని, బ్యాంకర్లు ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని సేవలు చేయాలని ఆయన అన్నారు.జిల్లా బ్యాంకర్లతో మొదట మాట్లాడిన మంత్రి ఇన్సూరెన్స్ ల పైన వస్తున్న ఇబ్బందుల, ఫిర్యాదులపై చర్చించడం జరిగింది, ఈ దిశ సమావేశం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యక్రమమని ఆయన అన్నారు, అధికారులను సమన్వయపరిచి, పార్లమెంటు పరిధిలో కమిటీలు వేసి ఆ కమిటీలకు పార్లమెంట్ సభ్యుడు ని చైర్మన్గా నియమించి అధికారుల నుంచి సూచనలు సలహాలు సేకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి, మెరుగైన పాలనకు కలెక్టర్లకు సూచనలు ఇవ్వవలసినటువంటి అవకాశాన్ని ప్రభుత్వం మాకు కల్పించిందని దీని ద్వారా ప్రజలకు మెరుగైన పాలన జరుగుతుందనిఆయన అన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్నటువంటి లోపాలను సరి చేయడానికి ప్రభుత్వ పరిధిలో ఉన్న చాలా రకాల పాఠశాలలను, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, పాఠశాలను ఒకే గొడుగు కిందికి తెస్తున్నట్లు,మరియు విద్యార్థుల సంఖ్య నిష్పత్తిని ఆధారంగా తీసుకుని ఒకే చోట అన్ని కులాలను అన్ని మతాలను కూర్చోబెట్టి విద్య బోధించడం ద్వారా సమాజంలో అన్ని కులాలు స్నేహభావంతో ఉండడానికి అవకాశం ఉంటుందని, దీని ద్వారా మెరుగైన విద్య అందిస్తామనిఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి, డి.అర్డీఏ పి.డి. ఉమాదేవి, జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే , బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి.



వనపర్తి తరంగాలు

వనపర్తి పట్టణం పాత బజార్ కు చెందిన మహమ్మద్ బురానుద్దీన్ గత కొంతకాలంగా అనారోగ్యముతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన చికిత్స కోసం తమకు ఆర్థికపరమైన సహకారం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాధితుడికి ప్రభుత్వం తరఫున రూ. 2లక్షల 50 వేల విలువగల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు.ఈ సందర్భంగా సోమవారం ఎల్ ఓ సి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు యం డి రహీం సమక్షంలో బాధితుడు బురానుద్దీన్ కు అందజేశారు ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్నందున కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలుతెలిపారు.

# ఖిల్లా గణపురం లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్న వనపర్తి సిసిఎస్ పోలీసులు..

-పోలీసుల అదుపులో రైస్ మిల్లు యజమాని...

మారుతి వ్యాన్ వాహనం..



ఖిల్లా గణపురం తరంగాలు

వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని దివ్య నవ్య రైస్ మిల్లులో రేషన్ బియ్యం తరలిస్తున్న మారుతి వ్యాన్ నుసోమవారం తెల్లవారుజామున వనపర్తి సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు వనపర్తి నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ ప్రాంతాల నుండి అక్రమంగా రేషన్ బియ్యం ను దివ్య నవ్య రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలుసుకున్న సిసిఎస్ పోలీసులు రైస్ మిల్లు సమీపంలో మాటు వేసి సోమవారం తెల్లవారుజామున రేషన్ బియ్యం తో మిల్లులోకి వచ్చిన మారుతీ వ్యాన్ ను స్వాధీనం చేసుకొని ఖిల్లా గణపురం పోలీస్ స్టేషన్కు తరలించారు ఏకంగా రేషన్ దుకాణాల నుండి గోనే సంచుల్లో రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లుకు తరలించడం విశేషం మిల్లులో పోలీసులు పట్టుకునే కంటే ముందే మరికొన్ని సంచుల్లో రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిసింది దాదాపు 20 క్వింటాళ్ల దాకా రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిసింది .. మిల్లు యజమానితో పాటు వాహనాన్ని రేషన్ బియ్యం తరలించిన ఇద్దరినీ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# శ్రీదేవీ నవరాత్రుల సందర్భంగా ఉత్తమ మండపంగా అవార్డు అందుకున్న గణపతి , దుర్గాదేవి ఉత్సవ కమిటీ రంగాపురం.



వరంగల్ తరంగాలు

ఎన్.ఎస్.ఎస్ ఫౌండేషన్ వరంగల్ , ఎన్. ఎస్. ఎస్.ఫ మీడియా ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ నాగవెల్లి నరేందర్ , గుజ్జరి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో శ్రీదేవీ నవరాత్రుల సందర్భంగా ఐదు జిల్లాలలో ఉత్తమ మండపాలకు ప్రథమ , ద్వితీయ , తృతీయ అవార్డులు , ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేస్తున్నారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం , రంగాపురం గ్రామం నుండి గణపతి , దుర్గాదేవి ఉత్సవ కమిటీ రంగాపురం గ్రామానికి ఉత్తమ మండపంగా ఎంపిక చేసి అవార్డు అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్లడ్ డొనేటర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు) , గణపతి , దుర్గాదేవి ఉత్సవ కమిటీ రంగాపురం అధ్యక్షులు బత్తిని రవీందర్ , ఉపాధ్యక్షులు బొమ్మెర మునీందర్ , కార్యదర్శి చిట్టబోయిన ప్రవీణ్ , సహాయకులు మాచర్ల శ్రీనివాస్ , బత్తిని వెంకటేశ్వర్లు , పిండి కుమార్ , గురు స్వామి , బస్వా శ్యామ్ , వేల్పుల రాకేష్ , తోకల అనిల్ , వేములపల్లి రాజు , గుర్రం సురేష్ , లింగాల ముకుందం , గాదుదుల రాజ్ కుమార్ , గండమల అభిషేక్ , చల్ల కార్తీక్ , రాజారాం , సందీప్ , దాసరి రాజు , ఎండి సమీర్ , సోగల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట పొలాలలో విద్యుత్ కంచలు ఏర్పాటు చెయ్యొద్దు

-జిల్లా ఎస్పీరావుల గిరిధర్



వనపర్తి తరంగాలు

వనపర్తి జిల్లాలోని రైతులు తమ వ్యవసాయ పొలాల్లోని పంటలను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసుకున్న కంచెలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రైతులకు సూచించారు. అడవి జంతువుల బారి నుండి పంటలకు రక్షణగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కంచల ద్వారా అమాయకులైన ప్రజలు, పశువులు ప్రమాదం బారిన పడి మృత్యువాతకు గురి అవుతాయన్నారు. విద్యుత్ కంచెలను ఏర్పాటు చేసిన విషయం గుర్తించక రైతులు అమాయక ప్రజలు మృత్యువాతపడడంతో కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో పోలీసు వారి హెచ్చరికను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా రైతులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రమాద హెచ్చరికలను గుర్తించకుండా కేవలం పంటచేళ్ళను రక్షించుకునేందుకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గతంలో కొందరు రైతులు పంట పొలాలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడంతో కొందరు వ్యక్తులు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. కావున రైతులు పంట పొలాలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసుకొని ఇబ్బందులకు గురికావద్దని ఎస్పీ హెచ్చరించారు.

# సుభాష్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన....

-టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



తరంగాలు ప్రతినిధి/ వరంగల్:

భీమారం గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్, మిత్రుడు నాయకపు సుభాష్ గౌడ్ గుండెపోటు తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు సుభాష్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వక్ఫ్ జేపీసీ చైర్మెన్‌ను మార్చాలి

**- ప్రతిపక్ష సభ్యుల డిమాండ్**

**-సమావేశాన్ని బహిష్కరణ**

న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ సవరణ బిల్లును పరిగణనలోకి తీసుకున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చైర్మెన్ జగదాంబిక పాల్‌ను మార్చాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. జేపీసీలో నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ వారు సోమవారం సమావేశాన్ని బహిష్కరించారు. కమిటీ కార్యకలాపాలు నిబంధనల ప్రకారం జరగడం లేదని విమర్శించారు. బీజేపీ సీనియర్ ఎంపీ జగదాంబికా పాల్‌ను చైర్మెన్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలవనున్నారు. వివాదాస్పద కర్ణాటక భూ ఒప్పందంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఉద్దేశించి కర్ణాటక రాష్ట్ర మైనారిటీ కమిషన్ మాజీ చైర్మెన్ అన్వర్ మణిపాడి



చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు ఆగ్రహం తెప్పించాయి. బిల్లుపై మణిపాడి వ్యాఖ్యానిస్తూ ఖర్గే వక్ఫ్ భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఆయన కమిటీ ముందు 11 పేజీల ప్రజెంటేషన్ ఇచ్చారు. సీనియర్ నేతను, కర్ణాటక ప్రభుత్వాన్ని అవమానించేలా చైర్మెన్‌కు అవకాశం ఇచ్చారని ప్రతిపక్షం ఆరోపించింది. ఈ వ్యాఖ్య బిల్లు పరిధిని మించిపోయిందని, సభ నుంచి నిష్క్రమించే సమయంలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ అరవింద్ సావంత్ అన్నారు. కమిటీ ముందు హాజరైన వ్యక్తులు మల్లికార్జున ఖర్గేపై వ్యక్తిగత ఆరోపణలకు అనుమతి ఇచ్చారని విమర్శించారు. పార్లమెంట్ నిబంధనలను ఉల్లంఘించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోరు, ఇమ్రాన్ మసూద్, డీఎంకెకు చెందిన ఎ.రాజా, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మొహిబుల్లా, ఆప్‌నకు చెందిన సంజరు సింగ్ తీవ్ర నిరసనలు తెలిపారు. దీనిపై ప్రతిపక్ష సభ్యులు సమావేశమై, తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష సభ్యులు బహిష్కరించినా జగదాంబిక పాల్ సమావేశాన్ని కొనసాగించారు. ఈ సమావేశంలో జమియత్ ఉల్ ఉలమా ఇ హింద్ ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాన్ని వెల్లడించారు

## విజయవంతంగా రావణ అగ్ని దహన కార్యక్రమం



వికారాబాద్ అక్టోబర్ 14: పృధ్వీ ప్రతినిధి

వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి మండల పరిధిలోగల సిరిపురం గ్రామంలో శ్రీ దుర్గా నవరాత్రుల సందర్భంగా రావణ అగ్ని దహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మర్పల్లి మండల పోలీస్ సిబ్బంది ఎస్ఐ, కానిస్టేబుల్స్ ఫిర్యాదు మేరకు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు. వారికి గ్రామ ప్రజలు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరూ యూత్ అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి పోలీసు వారి కూడా మర్యాదపూర్వకంగా సహకరించారు. పోలీస్ సిబ్బంది పని తీరుకు గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం

**భారీగా పెరిగిన ఆర్టీసీ టికెట్ ధరలపై హరీష్ రావు సీరియస్**




హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఆర్టీసీ టికెట్ ధరలు పెరిగాయి. దీనిపై హరీష్ రావు సీరియస్ అయ్యారు. ఆర్టీసి టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. టికెట్ ధర రూ. 140తో జేబీఎస్ నుండి సిద్ధిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ. 200 చెల్లించాల్సిన పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 అని మండిపడ్డారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టెకెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే నా ప్రజా పాలన ముఖ్యమంత్రి గారు..? అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు. హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 అని మండిపడ్డారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టెకెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే నా ప్రజా పాలన ముఖ్యమంత్రి గారు..? అంటూ ఆగ్రహించారు మాజీ మంత్రి హరీష్ రావు

# ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం

**-మంత్రి కొండా సురేఖ వార్నింగ్!**

హైదరాబాద్

మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న ఘటనతో పాటు, తన అనుచరులను విడిపించుకోవాలని హుకుం చెలాయించిన సురేఖకు పరాభవం ఎదురైందని వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.కాంగ్రెస్ కార్యకర్తలు కొండ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని ఉక్కు పిడికిలితో సమాధానం చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు. గీసుకొండ పోలీస్ స్టేషన్లో ఏదో జరిగిందని తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.కొండ కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు నీతిమాలిన పనులు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించే తమ పైన బురద చల్లడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తెలిసి



అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఏం జరిగిందో తెలుసుకోవడానికి స్టేషన్ కు వెళ్లానని చెప్పిన కొండా సురేఖ అంతకుమించి అక్కడ ఏమీ జరగలేదని వివరించారు. తమ అనుచరులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. కాగా మంత్రి కొండా సురేఖ వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టలేదని, ధర్మారం గ్రామంలోరేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులకు కొండా వర్గీయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులపై కొండా వర్గీయులు దాడి చెయ్యటంతో, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దాడికి పాల్పడిన కొండా సురేఖ వర్గీయులను ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ లో వీరిపైన కేసు నమోదు అయ్యింది. దీంతో కొండా వర్గీయులు ధర్మారం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేశారు. ఇక తన అనుచరుల అరెస్ట్ తో హుటాహుటిన నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ అకారణంగా అరెస్ట్ చేసిన తమ అనుచరులను విడుదల చెయ్యాలని పోలీసులను కోరారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ సీఐ సీట్లో కూర్చోవటం కూడా మరో వివాదంగా మారింది. కొండా సురేఖ గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన క్రమంలో హుటాహుటిన సీపీ అంబర్ కిషోర్ ఝా కూడా గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొండా సురేఖతో మాట్లాడారు. తమ వారిపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సీపీ చర్యలు తీసుకుంటామని చెప్పటంతో సురేఖ శాంతించారు. అయితే కొండా సురేఖ తన అనుచరులను విడుదల చెయ్యాలని చెప్పినప్పటికీ వారిమీద నమోదైన కేసుల నేపథ్యంలో పోలీసులు వారిని విడిచిపెట్టలేదు.

## ప్రధాని మోడీతో అతిషి భేటీ

**సిఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి**



న్యూఢిల్లీ,అక్టోబర్14(ఆర్ఎన్ఎ):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజీవ్రాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

## ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ సస్పెండ్.




జగిత్యాల ప్రతినిధి, పృథ్వీ న్యూస్ :

ఈ నెల 11న జగిత్యాల అటవీశాఖ కార్యాలయ అవరణలో అధికారులు, సిబ్బంది దావత్ ఏర్పాటు చేసుకుని మద్యం సేవించిన సంఘటన లో జగిత్యాల అటవీశాఖ డిప్యూటీ రెంజ్ అధికారి అరుణ్‌కుమార్, బీట్ ఆఫీసర్ సాయిరాంను అటవీశాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.తీవ్రంగా పరిగణించిన అటవీశాఖ ఉన్నతాధికారులు ఇద్దరిపై వేటు వేయగా మరికొంత మందిపై కూడా వేటుపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అటవీశాఖ కార్యాలయంలో జరిగిన దావత్ పై స్టేట్ విజిలన్స్ డీఎఫ్ఓ రాజశేఖర్, ఫ్లైయింగ్ స్కాడ్ డీఎఫ్ఓ రవీందర్ విచారణ చెప్పట్టారు.అటవీశాఖ కార్యాలయం లో అధికారుల దావత్ కథనాల పై స్పందించిన చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ నిర్మల్ శరవణన్ చంద్రశేఖరణన్ స్పందించారు.ఈమేరకు జగిత్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి జగిత్యాల అరుణ్ కుమార్,ముత్యంపేట బీట్ ఆఫీసర్ సాయిరాం, వాచర్ లక్ష్మణ్ ( ఔట్సోర్సింగ్ ఉద్యోగి )లను విధుల నుండి తొలగిస్తూ సస్పెండ్ చేస్తూ చీఫ్ కన్సర్వటర్ అఫ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ నిర్మల్ శరవణన్ చంద్రశేఖరణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రయివేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు

**-బ్యాక్‌లాగ్ పోస్టులు త్వరలో భర్తీ**

**- జాబ్ పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క**



హైదరాబాద్

ప్రయివేటు ఉద్యోగాలులో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనుసూయ సీతక్క తెలిపారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఆమె ఆవిష్కరించారు. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్‌లైన్‌లో పదిమందికి నియామక ఉత్తర్వులు అందజేశారు. వికలాంగులు ఆన్ లైన్ జాబ్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుంటే వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. సంక్షేమ నిధుల్లో వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. వికలాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.50 కోట్లు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామనీ, ఆ ప్రక్రియను మొదలు పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఎలక్ట్రిక్ కార్ల ఎగుమతుల హబ్‌గా భారత్!
## హ్యూందాయ్ భారీ ప్రణాళికలు..



దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యూందాయ్.. మన దేశంలో అద్భుతమైన ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇప్పటికే హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ఐపీఓను ప్రారంభించేందుకు సిద్ధమైంది. అంతేకాక కంపెనీ నుంచి త్వరలో ఆవిష్కృతమయ్యే ఎలక్ట్రిక్ వాహనాలను ఇక్కడి నుంచి ఇతర మార్కెట్లకు ఎగుమతి చేసే అవకాశాలను అన్వేషిస్తుంది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు ఉత్పత్తి కేంద్రంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు కంపెనీ ఈ చర్యను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా హ్యూందాయ్ రానున్న రోజుల్లో మొత్తం నాలుగు ఈవీ మోడళ్లను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రణాళికల గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..80 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి..

భవిష్యత్తులో నాలుగు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం నాల్గో త్రైమాసికం నాటికి ప్రముఖ స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్యూవీ) క్రెటా ఎలక్ట్రిక్ వెర్షన్ కూడా ఇందులో ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు తాము చాలా బలమైన ఉత్పత్తి కేంద్రంగా ఉన్నామని, దానిని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తాము 80 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఈవీలు (ఎలక్ట్రిక్ వాహనాలు) విషయానికి వస్తే, ఇది కచ్చితంగా డిమాండ్‌పై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. భారతదేశంలో కంపెనీ ఏ ఉత్పత్తిని ఆఫర్ చేసినా, దానిని ఇతర మార్కెట్‌లకు ఎగుమతి చేయడానికి ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు.

# గూగుల్‌లో జాబ్ కొట్టాలంటే కావాల్సిన స్కిల్స్ చెప్పిన సుందర్ పిచాయ్..




అమెరికా టెక్ దిగ్గజం గూగుల్ సంస్థలో ఉద్యోగం సంపాదించాలని చాలా మంది ఇంజనీరింగ్ విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు కలలు కంటుంటారు, అయితే ఈ సంస్థలో అంత సులువుగా జాబ్ రాదనేది వాస్తవం. ఇక్కడ అత్యధిక వేతనంతో పాటు వర్క్ కల్చర్ కూడా బాగుంటుందని చాలా మంది చెబుతుంటారు. అయితే ప్రస్తుతం ఈ సంస్థకు సీఈవోగా వ్యవహరిస్తున్న భారతీయ వ్యక్తి సుందర్ పిచాయ్ కీలకమైన కొన్ని విషయాలను ఉద్యోగార్థుల కోసం వెల్లడించారు. ఇటీవలి కాలంలో రిక్రూట్మెంట్ సమయంలో గూగుల్ ఉద్యోగుల నియామకం కోసం ముఖ్యంగా ఇంజనీరింగ్ జాబ్స్ విషయంలో అభ్యర్థుల్లో వెతుకుతున్న నైపుణ్యాలకు సంబంధించిన విషయాలపై ఓపెన్ అయ్యారు. ఉద్యోగార్థుల్లో సాంకేతికంగా నైపుణ్యం, అనుకూలత కలిగి ఉండాల్సిన అవసరాన్ని ది డేవిడ్ రూబెన్‌స్టెయిన్ షోలో మాట్లాడుతూ పిచాయ్ నొక్కి చెప్పారు. వేగంగా మారిపోతున్న సాంకేతిక ప్రపంచంలో తాము వృద్ధి చెందగల సూపర్ సూపర్ స్టార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కోసం కంపెనీ అన్వేషణ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఉద్యోగుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలను పెంపొందించే విధంగా గూగుల్ పని సంస్కృతి ఉంటుందని పిచాయ్ పేర్కొన్నారు. గూగుల్ తన ఉద్యోగులకు ఉచితంగా ఆహారాన్ని అందించటం సమాజాన్ని నిర్మిచంటంతో పాటు కొత్త ఆలోచనలను రేకెత్తిస్తోంది. కేఫ్‌లో ఊహించని సంభాషణలు ఎలా ఉత్తేజకరమైన ప్రాజెక్ట్‌లకు దారితీస్తాయో పిచాయ్ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చు కంటే విలువ ఎక్కువని పేర్కొన్నారు. గూగుల్ ఎల్లప్పుడూ ప్రతిభకు అగ్రస్థానం ఇస్తుందని, పరిశ్రమ అంతటా ఉద్యోగాలు అందించటంలో మందగమనం కొనసాగుతున్నా గూగుల్ ముందుకు సాగటంపై హర్షం వ్యవహరించారు. జూన్ 2024 నాటికి 179,000 మంది ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. గూగుల్ మాజీ రిక్రూట్మెంట్ అధికారి నోలన్ చర్చిల్ గతంలో కంపెనీలో పాటించే నియామక ప్రక్రియ గురించి కొన్ని వివరాలను పంచుకున్నారు. ఇంటర్వ్యూకి వచ్చేటప్పుడు ఉద్యోగార్థులు బాగా సిద్ధంగా ఉండాలని, గూగుల్ విలువలు, మిషన్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. వారు గతంలో సాధించిన విజయాల గురించి గూగుల్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇదే క్రమంలో ఇచ్చిన ఆఫర్ కంటే 40-100 శాతం అధికంగా డిమాండ్ చేయటాన్ని రిక్రూట్మెంట్ టీమ్ పరిగణలోకి తీసుకోదని చెప్పారు. ఒక ఫ్రెషర్ ఉద్యోగి ఇంటర్వ్యూ సమయంలో కంపెనీ ఆఫర్ చేసిన ప్యాకేజ్ కంటే దాదాపు బదుల్ అడిగాడని, అయితే దీనికి నిజంగా అర్హతకోసం అతని వద్ద డేటా పేర్కొనలేదని చర్చిల్ పేర్కొన్నారు. కంపెనీ వర్క్ కల్చర్ లో ఇమడగడితే ప్రతిభావంతులకు మాత్రమే గూగుల్ ప్రాధాన్యత ఇస్తుందని ప్రస్తుతం పైన పేర్కొన్న వివరాల ప్రకారం తెలుస్తోంది.

## బోయింగ్ షాకింగ్ డెసిషన్..
# త్వరలో 17 వేల మంది ఉద్యోగులపై వేటు




ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మంది అంటే సుమారు 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు రెడీ అయింది. ఈ విషయాన్ని సంస్థ సీఈవో కెల్లీ ఓర్ట్‌బెర్గ్ ఈ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు తెలియజేశారు. కంపెనీ తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సియాటెల్ ప్రాంతంలో ఆ సంస్థకు చెందిన 33 వేల మంది కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్నారు. దాంతో పలు విమానాల ఉత్పత్తి నిలిచిపోయింది. సమ్మె కారణంగా 2025లో డెలివరీ చేయాల్సిన 777 ఎక్స్ విమానాలను ఆ తర్వాత ఏడాదికి అంటే 2026కు వాయిదా వేసింది. ఇప్పటికే ఉన్న ఆర్డర్లు పూర్తయిన తర్వాత 2027 నుంచి 767 ఫైటర్ విమానాల ఉత్పత్తిని కూడా నిలిపివేయాలని కంపెనీ యోచిస్తోంది. ఇక ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లు 1.7 శాతం పతనమయ్యాయి. కార్మికుల సమ్మె కారణంగా మూడో త్రైమాసికంలో సంస్థ 5 బిలియన్ డాలర్ల నష్టాన్ని మూటగట్టుకుంది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకు ఇప్పుడు 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైంది.

# ముంబై జట్టులో భారీ మార్పులు ఖాయం..

-టీమిండియా మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా




ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. హెడ్ కోచ్ మార్క్ బౌచర్ స్థానంలో మహేల జయవర్ధనే వచ్చాడు. ఐపీఎల్ 2024లో బౌచర్ కోచ్‌గా ఉన్నప్పుడు రోహిత్ శర్మని కెప్టెన్‌గా తొలగించి.. హార్దిక్ పాండ్యాని నియమించిన విషయం తెలిసిందే. హార్దిక్ ఫామ్‌లో లేకపోవడం, జట్టులో సమన్వయ లోపంతో ముంబై పాయింట్ల పట్టికలో చివరి స్థానాని పరిమితమైంది. గత కొద్దిరోజులుగా రోహిత్ జట్టుని వీడతాడనే వార్తలు సోషల్ మీడియాలో వస్తున్నాయి. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో టీమిండియా మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా స్పందించాడు. ముంబై ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లని రిటైన్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని తెలిపాడు. కీలక ప్లేయర్లను అతిపెట్టుకోవడానికి రూ.79 కోట్లు వెచ్చించినా.. ముంబై ఫ్రాంచైజీకి ఎలాంటి నష్టం లేదన్నాడు. 'మహేల జయవర్ధనే తిరిగి ముంబై జట్టులోకి వచ్చాడు. దీంతో జట్టులో మార్పులు చోటుచేసుకుంటాయి. హార్దిక్ పాండ్యా ఫామ్‌లోకి వచ్చాడు. కాబట్టి ఐదుగురు కీలక ఆటగాళ్లని రిటైన్ చేసుకొని ఒకరిని అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా తీసుకునేందుకు ముంబై చూస్తుంది. హార్దిక్ సహా రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మ లేదా ఇషాన్ కిషన్‌ని రిటైన్ చేసుకొనే ఛాన్స్ ఉంది. అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా నెహాల్ వధేరాని తీసుకోవాలని భావిస్తోంది. వీరికి రూ.79 కోట్లు వెచ్చించి.. మిగతా మొత్తంతో వేలానికి వెళ్తుందని అనుకుంటా' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. 'మహేల జయవర్ధనే గొప్ప ఆటగాడు. బ్యాటర్, కెప్టెన్‌గా శ్రీలంకకు ఎన్నో విజయాలు అందించాడు. అతడికి ముంబైతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. బౌలింగ్ కోచ్‌గా పరాస్ మాంబ్రేని నియమించడం మంచి విషయం. గత సీజన్‌లో జట్టు బౌలింగ్ ప్రదర్శన ఏమాత్రం బాగాలేదు. ముంబైకి బౌలింగ్ కోచ్ అవసరం. అందుకే పరాస్‌ను తీసుకుంది' అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 వేలం నవంబర్ చివరలో జరిగే అవకాశాలు ఉన్నాయి. రిటైన్ జాబితాను సమర్పించేందుకు ఈ నెల ఆఖరి గడువు


# స్పోర్ట్స్

## మళ్లీ అవకాశం వస్తుందని ఊహించలేదు: శాంసన్




శ్రీలంక టీ20 సిరీస్‌లో రెండు మ్యాచుల్లో డకౌట్ కావడంతో.. టీమిండియాలో మళ్లీ ఆడే అవకాశం వస్తుందని తాను అస్సలు ఊహించలేదని బ్యాటర్ సంజూ శాంసన్ అన్నాడు. తనపై నమ్మకం ఉంచిన మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలిపాడు. భారత జట్టులో ప్రతి స్థానానికి తీవ్రమైన పోటీ ఉందని, మంచి ప్రదర్శన చేస్తే జట్టులో చోటు దక్కించుకోవడం పెద్ద కష్టమేం కాదని సంజూ పేర్కొన్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో టీ20 సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. 47 బంతుల్లోనే 111 పరుగులు బాదాడు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సంజూ శాంసన్.. మేనేజ్‌మెంట్ నుంచి వచ్చిన సపోర్ట్‌తోనే తాను బాగా ఆడిగాలిగా అని చెప్పాడు. 'బంగ్లాదేశ్ సిరీస్ ప్రారంభానికి మూడు వారాల ముందే మేనేజ్‌మెంట్ నుంచి నాకు ఓ మెసేజ్ వచ్చింది. బంగ్లా సిరీస్‌లో ఓపెనింగ్ చేయాల్సి ఉంటుందని కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సహాయక కోచ్ అభిషేక్ నాయర్ చెప్పారు. ప్రాక్టీస్ కోసం సమయం ఇచ్చారు. వెంటనే రాజస్థాన్ రాయల్స్ అకాడమీకి వెళ్లిపోయా. కొత్త బంతిని ఎదుర్కొన్నా. ఆ సన్నద్ధత నాకు సాయపడింది. గతంలో కంటే ఈసారి అదనంగా 10 శాతం సన్నద్ధమై వచ్చా. మేనేజ్‌మెంట్‌తో కమ్యూనికేషన్ కూడా మెరుగైన ప్రిపరేషన్‌కు ఉపయోగపడింది' అని సంజూ తెలిపాడు.'బంగ్లా సిరీస్‌కు ముందు శ్రీలంక సిరీస్‌లో రెండు మ్యాచుల్లో డకౌట్ అయ్యాను. దాంతో తదుపరి సిరీస్‌లో ఆడే అవకాశం వస్తుందని నేను అస్సలు ఊహించలేదు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. దూకుడుగా బ్యాటింగ్ చేసి.. ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాలనే లక్ష్యంతోనే ఆడాం. తొలి మ్యాచ్ నుంచి ఇదే ఫాలో అయ్యాం. మూడో టీ20లో సెంచరీ చేయడం ఆనందంగా ఉంది. భారత జట్టులో ప్రతి స్థానానికి తీవ్ర పోటీ ఉంది. మంచి ప్రదర్శన చేస్తే జట్టులో చోటు దక్కించుకోవడం పెద్ద కష్టమేం కాదు. దేశం కోసం ఆడేటప్పుడు ఒత్తిడి ఉంటుంది. నా సామర్థ్యం ఏంటో నాకు తెలుసు' అని సంజూ శాంసన్ చెప్పాడు.

# ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ





స్వదేశంలో పాకిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు 14 మంది సభ్యులతో కూడిన తమ జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ సిరీస్‌తో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తిరిగి వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చాడు. వన్డే ప్రపంచ కప్ 2023 విజయం తర్వాత కమ్మిన్స్ వన్డేల్లో తొలిసారి ఆడనున్నాడు. పాట్ కమిన్స్‌తో పాటు వెటరన్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ కూడా వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే ఈ సిరీస్‌కు స్టార్ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా దూరమయ్యాడు. మరోవైపు స్టార్ క్రికెటర్లు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌కు ఈ జట్టులో చోటు దక్కలేదు. గత కొంత కాలంగా అవిరామంగా క్రికెట్ ఆడుతున్న వీరిద్దరికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. యువ ఆటగాళు జాక్ ఫ్రెసర్ ముక్‌గర్క్, కూపర్ కొన్నోలీలు పాక్ సిరీస్‌కు ఎంపికయ్యారు. కాగా ఈ సిరీస్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సన్నహాకాల్లో భాగంగా జరగనుంది. నవంబర్ 4న మెల్‌బోర్న్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత రెండో వన్డే నవంబర్ 8న ఆడిలైడ్‌లో రెండో వన్డే, నవంబర్ 10న పెర్త్‌లో ఆఖరి వన్డే జరగనుంది. ఆస్ట్రేలియా జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, కూపర్ కొన్నోలీ, జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిష్, జంపా




# నాన్‌స్టాప్ స్పీడ్‌లో హెబ్బా పటేల్ హనీమూన్ ఎక్స్‌ప్రెస్..

కుమారి 21 ఎఫ్ సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించింది హెబ్బా పటేల్. ఈ భామ చైతన్యరావుతో కలిసి నటించిన మూవీ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ బాల రాజశేఖరుని కథనందిస్తూ దర్శకత్వం వహించాడు. కజూన్ 21న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ మిశ్రమ స్పందన రాబట్టుకుంది. అయితే ఆ తర్వాత 2 నెలల అనంతరం ఓటీటీ మూవీ లవర్స్ కోసం ఆగస్టు 27న డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది.పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న హనీమూన్ ఎక్స్‌ప్రెస్ నాన్ స్టాప్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది. ఓటీటీలో ప్రీమియర్ అయినప్పటి నుంచి ప్రేమ, పెండ్లి, విడాకుల కాన్సెప్ట్‌తో యూత్‌ను ఆకట్టుకునే కథనంతో ఇంప్రెసివ్‌గా సాగుతూ మంచి మార్కులు కొట్టేస్తూ.. టాప్ ప్లేస్‌లో నిలుస్తోంది. ఈ మూవీ 70 మిలియన్ల మినిట్స్‌కుపైగా వ్యూస్ నాన్‌స్టాప్ స్పీడ్‌తో దూసుకెళ్తుంది. ఈ మధ్య కాలంలో ఓటీటీ స్ట్రీమింగ్ విషయంలో వార్తల్లో నిలుస్తున్న సినిమా ఇదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. థియేటర్లలో ఎక్కువ మందికి రీచ్ అవ్వడంలో కొంచెం వెనుకబడ్డ ఈ చిత్రం ఓటీటీలో మాత్రం ఏదో ఒక వార్తతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ మూవీని ఎన్‌ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యూఎస్ఏ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై తెరకెక్కించారు. తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్య పాత్రలు పోషించారు. అరవింద్ కృష్ణ, అలీ, సురేఖ వాణి, రవి వర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. కళ్యాణిమాలిక్ సంగీతం అందించారు.



# పరువాలతో కుర్రాళ్లకి గాలం వేస్తున్న క్యూట్ బ్యూటీ శ్రీలీల.

ఒక్కోసారి టైమ్ మనది కాదు అని తెలిసినపుడు.. వెయిట్ చేయడం కంటే మంచి పని మరోటి లేదు. మన టైమ్ వచ్చినపుడు మళ్లీ రెచ్చిపోవడమే..! ఇప్పుడు శ్రీలీల చేస్తున్నదిదే.రయ్‌మంటూ వచ్చి రచ్చ చేసిన ఈ భామకు ఇప్పుడు మునపట్లా ఆఫర్స్ లేవు. అందుకే ఓపిగ్గా వేచి చూస్తూ.. ఫ్యూచర్ ప్లాన్స్ సిద్ధం చేసుకుంటున్నారు శ్రీలీల. మరి ఈమె ఏం చేస్తున్నారు..?టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. గతేడాది వరకు ఖాళీ లేకుండా ఉన్న శ్రీలీల.. ఇప్పుడు ఖాళీ అయిపోయారు. ప్రస్తుతానికి ఈమె చేతిలో మూడు సినిమాలున్నాయి. నితిన్ రాబిన్ హుడ్‌తో పాటు రవితేజ 75వ సినిమాలో నటిస్తున్నారు శ్రీలీల. దాంతో పాటు పవన్ కళ్యాణ్ ఉస్తాద్‌లోనూ నటిస్తున్నారు. వీటితో నితిన్ సినిమా పూర్తైంది.. మిగిలిన రెండూ షూటింగ్స్ జరగట్లేదు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉంది.దాంతో నితిన్, రవితేజ సినిమాలపైనే శ్రీలీల కెరీర్ ఆధారపడి ఉందిప్పుడు. ఈ గ్యాప్‌లో కోలీవుడ్‌పైనా ఓ కన్నేస్తున్నారు శ్రీలీల. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. దొరికిన కాస్త ఖాళీ టైమ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.ఎప్పటికప్పుడు ఫోటోషూట్స్ చేస్తున్నారు. మరోవైపు హిందీలోనూ శ్రీలీలకు ఆఫర్స్ వస్తున్నాయి. అక్కడ రెండు సినిమాలు సైన్ చేసారు ఈ బ్యూటీ.

# రాహుల్‌ని టార్గెట్ చేసిన శ్రద్ధాకపూర్?

'స్త్రీ2' విజయంతో మంచి జోష్ మీద ఉన్నది బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ సినీ రచయిత రాహుల్‌తో రిలేషన్‌లో ఉన్నదని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి పలు పార్టీలకు హాజరైన ఫొటోలు కూడా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి అనే అంశాల గురించి శ్రద్ధా కపూర్ మాట్లాడటం చర్చనీయాంశమైంది.'పెళ్లి ముఖ్యం కాదు. బంధమే ముఖ్యం. సరైన వ్యక్తిని భాగస్వామిగా ఎంచుకుంటే జీవితం అందంగా ఉంటుంది. ఇష్టమైన వ్యక్తితో సమయాన్ని గడపటం నాకిష్టం. కలిసి డిన్నర్‌కి వెళ్లడం, సినిమాలు చూడటం, ప్రయాణాలు చేయడం.. అవన్నీ నాకెంతో సంతోషాన్నిస్తాయి.' అంటూ చెప్పుకొచ్చింది శ్రద్ధాకపూర్. శ్రద్ధ మాట్లాడిన ఈ మాటలన్నీ రాహుల్‌ని ఉద్దేశించే అనీ పలువురు అ బి. ( ప్రా య ం పడుతున్నారు.




# సందీప్ కిషన్ హీరోగా మజాకా



ఈ మధ్యన రవితేజ వరుస చిత్రాలు విడుదలైనా ఏదీ సరిగ్గా విజయం సాధించలేదు. 'ధమాకా' ఒక్కటే హిట్‌గా నిలిచి వంద కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన నక్కిన త్రినాధరావు పై టాలీవుడ్‌లో హీరోలకు నమ్మకం పెరిగింది. ఇప్పుడు ఆయన 'మజాకా' సినిమా తీస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'మజాకా' తరవాత నక్కిన త్రినాధరావు రవితేజతో ఓ మరో సినిమా చేయబోతున్నట్టు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అందుకు సంబంధించిన కథ కూడా సిద్ధం చేసుకొన్నట్టు సమాచారం. 'ధమా?కా' విడుదలైన వెంటనే నక్కిన త్రినాధరావుతో మరో సినిమా చేయడానికి రవితేజ ఆసక్తి చూపించారు. అయితే.. రవితేజ చేతిలో అప్పటికే చాలా సినిమాలున్నాయి. మరోవైపు నక్కిన త్రినాధరావు కూడా వేరే నిర్మాతల దగ్గర అడ్వాన్సు తీసుకొన్నారు. అందుకే రవితేజతో సినిమా కాస్త ఆలస్యమైంది. అయితే 'మజాకా' పూర్తయిన వెంటనే రవితేజతో సినిమా ఉండబోతోందని ఇన్ సైడ్ వర్గాలు నుంచి సమాచారం. 'ధమాకా' సమయంలోనే రవితేజకు మరో లైన్ చెప్పి 'ఓకే' చేయించుకొన్నాడు నక్కిన. 'మజాకా' పనులు ఓ వైపు జరుగుతున్నా, మరో రైటింగ్ టీమ్ తో రవితేజ కథపై చర్చలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రవితేజ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల రవితేజకు ఆపరేషన్ జరగడం వల్ల, ఆ సినిమా షూటింగ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే ఫిబ్రవరి, మార్చ్ నాటికి రవితేజ సినిమా షూటింగ్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. వేసవిలో రవితేజ సినిమా విడుదల అవుతుంది. ఆ తరవాత నక్కిన సినిమా పట్టాలెక్కుతుంది. ఈలోగా నక్కిన 'మజాకా' కూడా వచ్చేస్తుంది.

# కిరణ్ అబ్బవరం స్టన్నింగ్ లుక్..
## విడుదలయ్యేది అప్పుడే



రాజావారు రాణివారు, ఎస్ఆర్ కళ్యాణమండపం సూపర్ ఫేం సంపాదించుకున్నాడు కిరణ్ అబ్బవరం (. ఇప్పటిదాకా తెలుగు మార్కెట్‌కే పరిమితమైన ఈ కుర్ర హీరో ఇక పాన్ ఇండియా మార్కెట్‌పై ఫోకస్ పెట్టాడు. కిరణ్ అబ్బవరం నటిస్తోన్న తాజా చిత్రం క 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వస్తోంది.ఈ మూవీ రిలీజ్ ఎప్పుడనేది క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. పదునైన పొడవాటి కత్తి చేత పట్టగా.. బ్యాక్ డ్రాప్‌లో త్రిశూలాలు కనిపిస్తున్న స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇప్పటికే మేకర్స్ లాంచ్ చేసిన క కాన్సెప్ట్ పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నాడు. కిరణ్ అబ్బవరం నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**